# చిత్రకారుడు"అంజి"కి సత్కారం

**కాట్రేనికోన పెన్ పవర్ మార్చి 24:** ఉగాది రోజున కాట్రేనికోనకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, అంజి అకోండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ఉగాది పురస్కారం అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే, మంగళవారం కాట్రేనికోన యూనియన్ బ్యాంకు మేనేజర్ మోహన్ రావు అంజికి చిరు సత్కారం చేశారు,ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సాయి,హరీష్,ప్రవీణ్, రామ్ కుమార్,టి వి బాబాయ్,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ స్థాయిలో మెరిసిన యాతం నాగబాబు



**మూడు పతకాలు సాధించిన అథ్లెట్‌కు కలెక్టర్ అభినందనలు**

**కాకినాడ, పెన్ పవర్,మార్చి 24:** హర్యానా రాష్ట్రంలోని చండీఘర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సెక్టార్--7లో ఈ నెల 20 నుంచి 22 వరకు నిర్వహించిన 5వ ఖేల్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన సామర్లకోట వాసి యాతం నాగబాబును జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అభినందించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో నాగబాబు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

భీమవరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ఉప మలేరియా అధికారిగా పనిచేస్తున్న యాతం నాగబాబు స్వస్థలం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని జల్లూరు రాపర్తి గ్రామం. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలకు చెందిన సుమారు 1400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో యాతం నాగబాబు 800 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందట్లల్లో రెండు బంగారు పతకాలు సాధించగా, 1500 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఆయన సాధించిన విజయంపై కలెక్టర్ ప్రశంసలు కురిపిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## పరిశుభ్రతే లక్ష్యం

**పెద్దాపురంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు**

**మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రత్యేక కార్యక్రమం'**

**శ్రీ విశాలాక్షి నగర్ కాలనీలో తొలగిన మురుగు, పిచ్చి మొక్కలు**





**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 24:** పెద్దాపురం పట్టణాన్ని సుందరంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా మున్సిపాలిటీలో పరిధిలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం మున్సిపల్ కమీషనర్ కె..శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్రతీ రోజూ ఇంటింటికీ వచ్చి చెత్తను సేకరించే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద వెలువడే వ్యర్థాలను బయట పారబోయకుండా, మున్సిపల్ సిబ్బందికి అందజేసి పట్టణ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.మున్సిపాలిటీ పరిధిలోని శ్రీవిశాలాక్షి నగర్ కాలనీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. సుమారు 20 మంది కార్మికులు, రెండు ట్రాక్టర్ల సహాయంతో రంగంలోకి దిగి ?రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. పూడికతో నిండిన మురుగు కాలువలను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేశారు. తొలగించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు ట్రాక్టర్ల ద్వారా తరలించి కాలనీని పరిశుభ్రంగా మార్చారు. ?గత కొంతకాలంగా పిచ్చి మొక్కలు అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు, తాజా చర్యలతో ఊపిరి పీల్చుకున్నారు.



## చింతా అనురాధ నివాసానికి మాజీ మంత్రి రోజా

**అల్లవరం,పెన్ పవర్, మార్చి24:** మాజీ మంత్రి ఆర్ కె. రోజా అల్లవరం మండలం మొగళ్ల మూరు గ్రామంలోని అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ స్వగృహానికి మంగళవారం విచ్చేశారు. అనురాధ ఆహ్వానం మేరకు స్వగ్రామం వచ్చిన రోజా ను పుష్పగుత్యాలతో స్వాగతం పలికి దుస్సలువాలుతో సన్మానించారు. అనంతరం దేవగుప్తంలో శివ పంచాయతన యోగంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, కొమరగిరిపట్నం, బెండమూర్లంక సర్పంచులు రాకపు విజయలక్ష్మి, బర్రె సీతారత్నం ,పలువురు మర్యాదపూర్వకంగా రోజని కలిశారు.

## శృంగార వల్లభ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 24 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి హుండీల ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో మంగళవారం లెక్కించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. 41 రోజులు కాలానికి హుండీల ద్వారా రూ. 11,55,167, అన్నదాన హుండీల ద్వారా రూ. 3,55,678/- మొత్తం రూ. 15,10,845 ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి దేవస్థానం (సామర్లకోట) కార్యనిర్వహణాధికారి బళ్ళ నీలకంఠం, ధర్మకర్తలు మండలి చైర్మన్ మొయిళ్ళ సంధ్య, ధర్మకర్తలు వంక మహేష్, జట్ల రాంబాబు, లక్కరాజు రామకృష్ణ, తిరుపతి గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, దేవస్థానం అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (కాంద్రకోట) సిబ్బంది హరిబాబు, నాని, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అత్యాచారం కేసులో సంచలన తీర్పు ముగ్గురికి జీవితఖైదు రూ.5.80 లక్షల జరిమానా






**అల్లవరం, పెన్ పవర్, మార్చి 24:** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో జరిగిని అత్యంత దారుణ ఘటనలో రాజమండ్రి 10వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది.. 2021లో ఓడలరేవు బీచ్‌కు వెళ్లి వస్తున్న యువతిపై ముగ్గురు కలిసి సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఈఘటన అప్పట్లో సంచలనం రేకెత్తించగా అయిదేళ్ల వాదనల అనంతరం ఈ కేసులో ముగ్గురు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష తోపాటు 5.80 లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. సత్వర దర్యాప్తు, పక్కా సాక్ష్యాలతో శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ యంత్రాంగానికి జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా అభినందించారు. ఉప్పలగుప్తం మండలంకు చెందిన 21 ఏళ్ల యువతి 2021 ఏప్రిల్ 25న అల్లవరం మండలం ఓడలరేవు బీచ్‌కు వెళ్లి తిరిగి వెళ్తున్న క్రమంలో అల్లవరం మండలం కొమరగిరిపట్నం సీతారాంపురం ప్రాంతానికి చెందిన ఏ1 బొమ్మిడి వీరాబాబు (27), ఏ2 కొప్పనతి వెంకటేశ్వర్లు (26), ఏ3 మల్లాడి తాతారావు (28) అనే ముగ్గురు వ్యక్తులు ఆమెను అడ్డగించారు.బాధితురాలిని చంపుతామని బెదిరించి, ఒకరి తర్వాత ఒకరు సామూహిక అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, సెల్ ఫోన్ ద్వారా వీడియోలు, ఫోటోలు తీసి వేధించారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు అల్లవరం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 96/2021 కింద సెక్షన్ 376(డీ) ఐపీసీ మరియు ఇతర తీవ్రమైన సెక్షన్లతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. అప్పటి ఎస్ఐ జి. ప్రభాకరరావు కేసు నమోదు చేయగా, అప్పటి డీఎస్పీ వై. మాధవరెడ్డి లోతైన దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు. అప్పట్లో ఈ కేసు సంచలనం రేపింది.అయిదేళ్ల తరువాత బాధితురాలికి న్యాయం.ఈ కేసుపై విచారణ చేపట్టిన గౌరవ 10వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎస్. ఉమా సునందా ప్రాసిక్యూషన్ సమర్పించిన పక్కా సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాజిక్యూటర్ కె. రాధాకృష్ణ రాజు, పి.పి. డి. శ్రీవాణి బాయి బలమైన వాదనలు వినిపించారు. నేరం నిరూపితం కావడంతో ముగ్గురు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష (జీవిత ఖైదు) తోపాటు మొత్తం రూ. 5,80,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

అధికారులను అభినందించిన ఎస్పీనేరస్తులకు శిక్ష పడేలా నిరంతరం శ్రమించిన అప్పటి దర్యాప్తు అధికారులు ఎస్ఐ జి. ప్రభాకరరావు, సి.ఐ వీరాబాబు, డీఎస్పీ వై. మాధవరెడ్డిలతో పాటు ప్రస్తుత అమలాపురం ఎస్.డి.పి.ఒ. టి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, సర్కిల్ సి.ఐ డి. ప్రశాంత్ కుమార్, అల్లవరం ఎస్ఐ బి. సంపత్ కుమార్ మరియు కోర్టు లైజన్ సిబ్బంది హెచ్.సి డి. మురళి, కానిస్టేబుల్ సురేష్‌లను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు. మహిళల రక్షణ విషయంలో జిల్లా పోలీసులు రాజీ పడబోరని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు

## నీటి విలువపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి.

**కిర్లంపూడి, పెన్ పవర్,మార్చి24:** రోజువారీ జీవితంలో నీటిని ఎలా నిర్లక్ష్యంగా వృథా చేస్తున్నామో ఉదాహరణలతో మండల న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు భవిష్యత్‌లో తాగునీటి కోసం ఎదురయ్యే కష్టాలను విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా ప్యానెల్ అడ్వకేట్ ఆడారి సుగుణ మాట్లాడుతూ, నీటి సంరక్షణ కేవలం ఒక అలవాటు కాదు, అది చట్టపరమైన బాధ్యతగా కూడా భావించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి తన ఇంట్లో, పాఠశాలలో నీటిని ఆదా చేసే చర్యలు చేపడితే సమాజంలో పెద్ద మార్పు సాధ్యమవుతుందని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో నీటి విలువపై అవగాహన పెంచితే భవిష్యత్‌లో నీటి కొరత సమస్యను తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులు నీటి వినియోగంలో క్రమశిక్షణ పాటించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని సేకరించే విధానాలు, ఇంట్లో నీటి వృథాను తగ్గించే పద్ధతులు, పర్యావరణ పరిరక్షణలో నీటి పాత్ర వంటి అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ప్రశ్నోత్తరాల రూపంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆసక్తిని పెంచింది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ సాంబశివ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ దాడి గోవింద్, ఉపాధ్యాయురాలు వెంకట పావని పాల్గొన్నారు.






## వైభవంగా కొత్తపాలెం బాగీర్తమ్మ తీర్ధం

**కాట్రేనికోన పెన్ పవర్ మార్చి 24:** కాట్రేనికోన గ్రామ పంచాయతీ శివారు కొత్తపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న బాగీర్తమ్మ తల్లి తీర్ధ మహోత్సవం మంగళవారం నిర్వహించారు.

గ్రామస్తుల,ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వారం రోజులుగా అమ్మ వారికి సంబరాలు, జాతరలు నిర్వహించారు

అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించు కుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు,ఈ సందర్భంగా ఆలయానికి పచ్చని తోరణాలతో విద్యుత్ కాంతులతో అలంకరణ చేశారు,




# సంక్షోభంలో ఆక్వా రంగం -తక్షణం రైతులను ఆదుకోవాలి ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ డిమాండ్

**అల్లవరం,పెన్ పవర్,మార్చి 24:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై అల్లవరం మండలం గోడి గ్రామంలో ఎమ్మెల్సీ స్వగృహం నందు మీడియా సమావేశం నిర్వహించరు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ రాష్ట్రంలో ఆక్వా రైతుల పరిస్థితి చాలా దీన స్థితి లో ఉందని, మేతలు సీడ్ రేట్లు పెరిగిపోవడం, విద్యుత్ సబ్సిడీలు అందక పోవడం వల్ల ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం కారణంగా సాకు తో ఆక్వా ఉత్పత్తులు కొనే యాజమాన్యం అందరూ కుమ్మక్కై ఆక్వా ఉత్పత్తుల రేట్లు తగ్గించడం రైతు నోట్లో మట్టి కొట్టడమే అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు ప్రతి జిల్లాకు 5000 టన్నుల నిలవ సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజ్ లను ఏర్పాటు చేస్తామని ప్రకటించి ఇంతవరకు ఏ జిల్లాలోనూ కోల్డ్ స్టోరేజ్ లు నిర్మించలేదని, అలాగే అన్ని జోన్స్ లో ఉన్నవారికి విద్యుత్తు యూనిట్ 1.50 పైసలు రేటుకు చెల్లిస్తామని హామీ ఇచ్చి, గత మూడు నెలల నుంచి సబ్సిడీ మొత్తం విడుదల చేయలేదని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అలాగే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల రేట్లు తగ్గిస్తామని చెప్పి పెంచారని,ఆక్వా రైతులు ఎక్కువ శాతం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన వారిని కూడా వెన్నుపోటు పొడిచిందని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అలాగే గత ప్రభుత్వంలో జగనన్న ప్రభుత్వం ఆక్వా రైతులకు భారీ విద్యుత్ సబ్సిడీ అందించి విద్యుత్ యూనిట్ రేట్ లకు తగ్గించిందని, తద్వారా రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరిగిందని, ప్రత్యేక ఆక్వా జోన్లను ఏర్పాటు చేసి అనుమతులు సులభతరం చేశారని, ఫీడ్ మరియు మందులు ధరలను నియంత్రించే చర్యలు తీసుకున్నారు అని, జగనన్న ప్రభుత్వంలో అంతర్జాతీయ మార్కెట్లో ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు మంచి గుర్తింపు వచ్చిందని తెలియజేశారు. ఆక్వా రైతులకు తక్కువ వడ్డీ రేట్లకే రుణ సౌకర్యం కల్పించారని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అతిపెద్ద ఆక్వా ఉత్పత్తి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని తెలియజేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆక్వా ఉత్పత్తుల ధరలు ప్రభుత్వమే నిర్ణయించి వాటిని సోషల్ మీడియాలోనూ, ప్రింట్ మీడియాలోను, రైతు భరోసా కేంద్రాల్లోనూ ధరల పట్టిక డిస్ప్లే చేయాలని డిమాండ్ చేశారు.దళారుల వ్యవస్థను నిర్మూలించాలని తెలియజేశారు.



ఆక్వా రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించాలని,ఆక్వారంగ పరికరాలపై భారీ సబ్సిడీ కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. తుపానులు, భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న ఆక్వా రైతులకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.




# ముద్రగడ నివాసంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు.

-ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి భారీగా తరలి వచ్చిన ముస్లిం సోదరులు.





**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 24:**మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు భారీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మండల కేంద్రమైన కిర్లంపూడి ముస్లిం సోదరులతోపాటు ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ముద్రగడ ఏర్పాటు చేసిన అల్పాహార విందును స్వీకరించారు.అనంతరం ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు, వారి కుటుంబ సభ్యులకోసం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు ఏ అవసరం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీల్, బదిరెడ్డి గోవిందు, రామిశెట్టి నాని, గొల్లపల్లి సురేష్, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,గుడాల వెంకటరత్నం,సుంకర రాంబాబు, అడపా సోమేశ్, చామంతుల సూర్యకుమార్ నియోజకవర్గంలోని పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# చింతలూరు నూకాంబిక ఆలయానికి విరాళాలు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 24;** చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులకు పలువురు దాతలు విరా ళాలు అందించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం రాజమహేంద్రవరం కంటిపూడి స్టీల్స్ అధినేత కంటిపూడి సర్వారాయుడు రూ.లక్ష, చింతలూరుకు చెందిన భక్తుడు రూ.50వేలు,గన్ని సతీష్ సునీత దంపతులు రూ.25వేలు విరాళం అందించారు. విరాళాలు ఇచ్చిన దాతలను పలువురు అభినందించారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

### యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేంద్ర కుమార్



**మండపేట. పెన్ పవర్.మార్చి 24 :** ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆర్థిక పరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి సురేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. మండపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద యూటీఎఫ్ మండపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో యూటీఎఫ్ రణభేరి 3.0 పేరుతో నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. మండపేట పట్టణ, మండల, కపిలేశ్వరపురం మండల శాఖలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ దీక్షను జన విజ్ఞాన వేదిక నవ్యాంధ్ర రాష్ట్ర ప్రథమ అధ్యక్షుడు డా. చల్లా రవికుమార్ ప్రారంభించారు. ఎండను లెక్కచేయకుండా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పి. సురేంద్ర కుమార్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను నియమించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. అలాగే ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల చెల్లింపులకు స్పష్టమైన రోడ్‌మ్యాప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ బిల్లుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కోవిడ్ సమయంలో మరణించిన 953 మంది పంచాయతీరాజ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్జీవో సంఘ నాయకుడు జే. మల్లికార్జునుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే కృష్ణవేణి హాజరై మద్దతు తెలిపారు. యూటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఈవీఎస్ఆర్ ప్రసాద్ దీక్షను పర్యవేక్షించి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి జి సీతాదేవి, మండపేట శాఖ నాయకులు ఆకుల వీర్రాజు, పడాల రామచంద్రారెడ్డి, కపిలేశ్వరపురం మండల నాయకులు జువ్వల శ్రీనివాస్, ఐ సూరిబాబు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు గంటి వీర్రాజు, కొప్పిశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రిలే నిరాహార దీక్ష



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, మార్చి 24**:ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో రణభేరి 3.ా కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ఉన్న ఉపాధ్యాయులు మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిహారదీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ దీక్షను మండల విద్యాశాఖాధికారి వి.రాజబాబు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ పుణ్యవతికి అందజేశారు.ఈ సందర్భంగా యుటీఎఫ్ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు టి చక్రవర్తి, వి.వి.రమణ మాట్లాడుతూ తక్షణమే పిఆర్సి అమలు చేయాలని,పిఆర్సి కమిషన్ చైర్మన్ ని వెంటనే నియమించాలని,ఐఆర్ 29 శాతం వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని,పెండింగ్ బకాయిలకు రూట్ మ్యాప్ ప్రకటించాలని,పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిమాండ్లు అమలు చేయని పక్షంలో ఈనెల 24వ తేదీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఒకరోజు నిరాహార దీక్ష, ఏప్రిల్ 1, 2 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో రెండు రోజుల నిరాహార దీక్షలు,ఏప్రిల్ 15 నుంచి 19 వరకు రాష్ట్రస్థాయిలో ఐదు రోజుల నిరాహార దీక్ష,ఏప్రిల్ 24 న చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు తోట సీతారామయ్య,జట్ల సోమరాజు,ఎఫ్ డబ్ల్యూ ఎస్ ఆర్.రామలింగేశ్వరరావు, మండల యూటీఎఫ్ అధ్యక్షులు కోడి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి,ఎం.వి.రమణ,గౌరవ అధ్యక్షులు జి.ఎస్.ప్రసాద్ బాబు,మండల మహిళా అధ్యక్షురాలు సూర్యావతి తదితరులుపాల్గొన్నారు.ప్రత్తిపాడు ఎంఈవో 2 వై అచ్చిరాజు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి భక్తుల విరాళాలు





ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని పురాతన శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ సన్నిధిలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి విరాళాలు అందజేశారు.హైదరాబాద్‌కు చెందిన ద్యాచవరం సీతాదేవి వారి కుమారులు రూ.10,116, రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన చిర్ల రామారెడ్డి–మౌనిక దంపతులు రూ.10,116 విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు వాడపల్లి శేషాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేదపండితులు వెంకట అవధాని వేదాశీర్వచనం చేశారు.అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి బి. వెంకటరమణమూర్తి భక్తులను స్వామివారి చిత్రపటం, శేషవస్త్రంతో సత్కరించారు.

# ఫలించిన చర్చలు, దీక్ష విరమించిన రైతులు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 24;**ఓఎన్జీసీ తమతో కుదుర్చుకున్న భూలావాదేవీలు పూర్తిచేయకుండానే సదరు భూముల్లో నిర్మాణాలు పూర్తి చేయడానికి వ్యతిరేకంగా మండపేట గ్యాస్ కలెక్షన్ సెంటర్ వద్ద పెదపళ్ళ రైతులు సోమవారం చేపట్టిన నిరాహారదీక్షను కొత్తపేట ఆర్డీడీ (ఎఫ్ఏసీ)మమ్మీ విరమింపజేశారు. అర్ధరాత్రి వరకూ ఆమె రైతులతో చర్చలు జరిపారు. ఈ నెల 30వ తేదీ సోమవారం లోపు రైతుల ఖాతాల్లో వారికి రావాల్సిన నగదు జమ చేస్తామని రైతులకు అధికారులు హామీ ఇచ్చారు. రైతులకు ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడటం పట్ల ఓఎన్జీసీ అధికారులు వారికి క్షమాపణ తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నక్కపల్లి సభకు హాజరు అయినా ఈ అంశానికి సంబంధించి అక్కడి నుంచే ఎప్పటికప్పుడు అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. భూలావాదేవీలు నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఆర్డీడీ మమ్మీ, తహసీల్దార్ కె జె ప్రకాష్ బాబు, ఎస్సై నరేష్,ఓఎన్జీసీ తదితర అధికార యంత్రాంగం రైతులతో పలు దఫాలు చర్చలు జరిపి ఒక వారం గడువు ఇమ్మని రైతులను కోరారు. రైతులు మొదట సందేహం వెలిబుచ్చినా, అధికారులు పలు మార్లు విజ్ఞప్తి చేయడంతో చివరికి అంగీకరించారు. వచ్చే సోమవారానికి సమస్య పరిష్కారం కాకుంటే మరలా నిరహార దీక్షలకు దిగుతామని, ఈసారి ఎవ్వరు చెప్పినా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే తమకు మద్దతు తెలిపిన వైసీపీ, జనసేన, తెలుగుదేశం నాయకులకు, మద్దతుగా తరలివచ్చిన వారందరికీ, మీడియాకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## టీబీ ముక్తి భారత్ అభియాన్ కు ఏడు గ్రామాలు ఎంపిక

- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డుల స్వీకరణ





**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 24;**మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఏడు గ్రామాలు టీబీ (క్షయ) ముక్త్ భారత్ అభియాన్ అవార్డుకుకు ఎంపికయ్యాయి. పెదపళ్ల పీహెచ్‌సీ పరిధిలో చింతలూరు, పెదపళ్ల, జొన్నాడ, సూర్యారావుపేట, పెనికేరు, జొన్నాడ గ్రామాలు కాగా చొప్పెల్ల పీహెచ్‌సీ పరిధిలో గుమ్మిలేరు, నవాబుపేట గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలన్నీ క్షయ రహితంగా గుర్తించి అవార్డులకు ఎంపిక చేసినట్లు వైద్యాధికారులు డి,సాయికిషోర్, ఎన్.లక్ష్మీస్నేహ తెలిపారు. ఈమేరకు అమలాపురంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అంతర్జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో అవార్డులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు మార్గని కరుణ, కట్టా శ్రీనివాస్, ఏడిద సత్యశ్రీ, చింతపల్లి వెంకటలక్ష్మి, వనుం చిన్నావతి, గుణ్ణం రాంబాబు, ఎన్.సురేఖతో పాటు ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ఈఅవార్డులను స్వీకరించారు.

**ఉత్తమ అవార్డులు**

క్షయ వ్యాధి నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా విశేష కృషి చేసిన పెనికేరు ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, చింతలూరు ఆశ కార్యకర్త బుంగ జ్యోతి లిద్దరూ టీబీ ముక్త భారత్ అభియాన్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈమేరకు అమలాపురంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్నతాధికారులు చేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు.

## కిర్లంపూడి మండలంలో 18 వ విడత సామాజిక తనిఖీ.

- 32974 రూపాయలు రికవరీకి చర్యలు.



**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 24:**మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 18 వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 1402 పనులు సమీక్షకు వచ్చాయి. మొత్తం వ్యయం ?15,02,16,439, అందులో ?98,48,187 కార్మికుల వేతనాలకు, ?5,17,29,252 మెటీరియల్ ఖర్చులకు వినియోగించబడిందని, రికవరి మొత్తం ?32,974 గా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, డ్వామా పథక సంచాలకులు అడపా వెంకటలక్ష్మి, డ్వామా సహాయ పథక సంచాలకులు భాను ప్రకాష్, ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ, ఏపీఓ నాయుడు, జిల్లా విజిలెన్స్ అధికారి విజయభాస్కర్, హెచ్ ఆర్ మేనేజర్ రాజా, స్టేట్ రిసోర్స్ పర్సన్ లక్ష్మన్ రావు, డి ఆర్ పి లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ తప్పనిసరి



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 24:**ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయాలని రూరల్ సిఐ పీ దొరరాజు విజ్ఞప్తి చేశారు. ఇప్పనపాడులో రూరల్ ఎస్సై కిషోర్ నిర్వహించిన హెల్మెట్ పై అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి, హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. తమ భద్రత కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా కొనుగోలు చేసి వినియోగించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రతే కాకుండా సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత బాధ్యతగా వ్యవహరించి రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

## శ్రీ మందేశ్వర స్వామి హుండీ లెక్కింపు -- రూ.7.50 లక్షల ఆదాయం నమోదు





**కొత్తపేట, పెన్ పెవర్,మార్చి 24;**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానంలో మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య హుండీల లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతిష్టకు తగిన విధంగా పారదర్శకంగా జరిగిన ఈ లెక్కింపులో భక్తుల విరాళాలు గణనీయంగా నమోదయ్యాయి.

ఆరు నెలలు రెండు రోజుల వ్యవధికి గాను ప్రధాన హుండీ ద్వారా రూ.6,52,578 వసూలుకాగా, అన్నప్రసాద ట్రస్టుకు రూ.74,079 క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానానికి రూ.23,799 అందాయి. ఈ మొత్తాలన్నింటిని కలిపి మొత్తం రూ.7,50,456 ఆదాయం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం ఇన్స్పెక్టర్ ఎస్టీపీ శ్రీనివాసాచారి పర్యవేక్షణాధికారిగా వ్యవహరించారు. కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో లెక్కింపు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, నేరేడుమల్లి మహాలక్ష్మి, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంతలక్ష్మి, సావిత్రి దేవపాటి వెంకటేశ్వరరావు, తణుకు వీరభద్రరావు పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం అర్చకులు, ఎక్స్ అఫీషియో సభ్యుడు అయలూరి శ్రీరామూర్తి, విఆర్ఓ ఉత్తర కుమారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు అడపా వెంకటేశ్వరరావు, సేవా వాలంటీర్లు, వేద పండితులు మరియు ఆలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ దేవస్థానంలో నమోదైన హుండీ ఆదాయం ఆలయ అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు వినియోగించబడుతుందని అధికారులు తెలిపారు.

## బొత్స సత్యనారాయణను కలసిన మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 24:**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ను విజయనగరం ఆయన నివాసంలో నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రామచంద్రపురం నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ బొత్స సత్యనారాయణ ను కలిసినవారిలో ఉన్నారు.

## కాజులూరులో జీపీడీపీ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

### గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు, సర్పంచ్‌లకు సన్మానం





**కాజులూరు, పెన్ పవర్,మార్చి 24:**గ్రామ పంచాయతి అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం మంగళవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి జె. రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు,వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది, పాత్రికేయులు మరియు మండల పరిషత్ సిబ్బంది పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయిలో సమగ్ర అభివృద్ధి కోసం జీపీడీపీ ప్రణాళికలు కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి విద్య, వైద్యం, సాంకేతిక రంగాలలో పురోగతి సాధించడమే కాకుండా, మౌళిక వసతుల కల్పనలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామం అవసరాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనం తర్వాత గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం సజావుగా సాగి, గ్రామాభివృద్ధి దిశగా మరింత చైతన్యం కలిగించింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు, ఎంపీటీసీలు,తహశీల్దార్ జి.ఆర్.ఠాగూర్, ఎంపీడీవో జే.రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి,ఏపీఎం రాము,ఎంఈఓ1 డేవిడ్, ఎంఈఓ 2 పి.జాన్,ఏపీవో బి.వెంకటలక్ష్మి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో ఎమ్మార్వో, ఎంపీడీవోలను కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు

### అధికారుల ప్రశంసలు, ప్రజాప్రతినిధుల అభినందనలు






**కాజులూరు, పెన్ పవర్,మార్చి 24:**కాజులూరు మండలంలో వర్కింగ్ జర్నలిస్టుల సేవలకు అధికారుల తో పాటు ప్రజాప్రతినిధుల నుంచి ప్రశంసలు లభించాయి. మంగళ వారం తాసిల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జె. రాంబాబు, వెలుగు ఏపీఎం రాము, మండల విద్యాశాఖ అధికారులను మండల వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ చట్టబద్ధత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పాటును అభినందించారు. జర్నలిస్టులు నిబద్ధతతో వాస్తవాలను ప్రజలకు చేరవేసే విధంగా పనిచేయాలని సూచించారు. సమాజంలో జర్నలిజం "నాలుగో స్థంభం"గా విశేష ప్రాముఖ్యత కలిగి ఉందని, వార్తలను కచ్చితత్వంతో అందించడం ఎంతో బాధ్యతా యుతమైన పని అని పేర్కొన్నారు. జర్నలిజం కత్తి మీద సాము లాంటిదని ఆయన అభిప్రాయ పడ్డారు. అనంతరం ఎంపీడీవో జె. రాంబాబు పాత్రికేయులను అభినందిస్తూ, జర్నలిస్టులు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా కీలక పాత్ర పోషించాలని సూచించారు. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని ప్రజలకు చేరవేయడంలో వారి కృషి అభినందనీయమని, నూతనంగా ఏర్పాటైన అసోసియేషన్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. వెలుగు ఏపీఎం రాము కూడా జర్నలిస్టులకుశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంఈఓలు డేవిడ్, జాన్‌లను కలిసిన పాత్రికేయులను వారు అభినందించారు. మండలంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రవాణా సౌకర్యం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. దేగల నాగేంద్ర సహకారంతో ఆటో సౌకర్యం ఏర్పాటు చేయడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని ప్రశంసించారు. ఇదే సందర్భంగా మండల కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వెలుగు యానిమేటర్లు తదితరులు కూడా పాత్రికేయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో (రి.నెం: 101/2026) గౌరవ అధ్యక్షులు దేవ్ మహేశ్వరరావు, గవర్నింగ్ బాడీ సభ్యులు రెహమాన్, అధ్యక్షులు వీరవల్లి గణపతి, ప్రధాన కార్యదర్శి దడాల ఏడుకొండలు, వైస్ ప్రెసిడెంట్ అనుసూరి శ్రీనివాస్, ట్రెజరర్ కేశన గంగరాజు, జాయింట్ సెక్రెటరీ తోట శివకృష్ణ, ఈసీ సభ్యులు అత్తిలి వెంకటరమణ,పోతుల సత్యకిషోర్,పి.చంద్ర తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

